# వెల



"ప్రెసిడెంటుడు! ప్రెసిడెంటు! పంచాయితీని మురికిగుంట చేశాడు."

"చేయకేం చేస్తాడు—వయసు ముసలెద్దు, మనసు కోడెదూడైతే! ఎంతసేపూ చెడిన ఆడవాళ్ళ గురించే ఆలోచన!"

"ఛీ! ఛా! వెధవ ప్రెసిడెంటు గిరికోసం పాలేరుల్ని తాగించి వాళ్ళతో మంగిరెడ్డిని చంపించేశాడు, రాక్షసుడు!"

"మొత్తానికి పంచాయితీలో బాగానే సంపాయించాడు."

ఇంకా చాలా రకాలుగా అనుకుంటారు పంచాయితీ ప్రెసిడెంటు కోటిరెడ్డి గురించి. ఆ మాటలు ఆనోటా ఈనోటా విని, 'నా కర్మ' అనుకునేది కోటిరెడ్డి భార్య రంగమ్మ.

'నాన్న ఇట్లా చేస్తాడా!' అనుకునేది కోటిరెడ్డి కూతురు సుశీల.

ఇట్లా అందరిలోనూ రకరకాలుగా అనిపించు

అంతకంత కెక్కువమంది గృహిణులు ఆనందంగా వంటచేసుకునేందుకు

**కాల్ గాస్** వాడుతున్నారు



కాల్‌గాస్‌ను వంటింట్లో పెట్టుకు వంటపని ఎంత ఆనందంగా ఉండగలదో తెలుసుకోనండి. కాల్‌గాస్ ఉపయోగించడం తేలిక...క్షణంలో వెలుగుతుంది...తక్షణమే వేడినిచ్చి మీ వంట కాలాన్ని గంటలకొద్దీ తగ్గిస్తుంది...ఇది పొడిది అయినదికూడా...కాల్‌గాస్ శుభ్రమైనది...మసి ఉండదు...పొగరాదు...ఉదుకున్నవు తోముకోటం ఉండదు.



**కాల్ గాస్ భద్రమైనది**

కాల్‌గాస్ మీకు భద్రమైన ఉక్కు సిలెండర్లలో ప్రత్యేకమైన కాపుదల టోపీలతో చేరుతుంది. ఇవి లీకేజీని, తప్పువాడకాన్ని లేకుండా చేస్తాయి.

*ఇంటిదగర ఇవ్వడానికే సౌకర్యం ఉంది.*

**A CALTEX PRODUCT**

*సోల్ డిస్ట్రిబ్యూటర్ :* **ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ,**
48/9/5, కో—ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నం—4. ఫోన్: 3516.
కన్నెమెరా ఎనెక్స్, మౌంట్‌రోడ్డు, మద్రాస్—2. ఫోన్: 83428.

**ఏజెంట్లు:** ముప్పిడి ఆటోమొబైల్స్, సూర బాగ్, విశాఖపట్నం—2. ఫోన్: 2879. మద్రాస్ లిజర్ గ్యాస్ కం. ప్రైవేట్ లిమిటెడ్, 37,తిరువెంకటన్‌వీధి, మద్రాసు—28. ఫోన్:71853 &74448. వెంకటరమణ ఏజన్సీస్, గంజాంవారి ఇల్లు గంజాంవారి వీధి, కాకినాడ. విజయవాడ గాస్ కం., ప్రకాశంరోడ్డు గవర్నరుపేట సెంటర్, విజయవాడ—2. ఫోన్:—2411.
& శ్రీ ప్రసాద్ గాస్ కం., మెయిన్‌రోడ్డు రాజమండ్రి, ఫోన్: 117.
వి. వరదరాజులు, మచిలీపట్నం. ఫోన్:—86.


## లీల

కున్న కోటిరెడ్డి నెల్రోజులనుంచి టైఫాయిడ్‌తో బాధపడి ఈరోజు మధ్యాహ్నం చనిపోయినప్పుడు గ్రామంలో సంతోషించినవారు చాలమంది ఉన్నారు.

"ఊరిపీడ వదిలింది" అన్నారు కొందరు.

"ఊరు బాగుపడుతుంది" అన్నారు మరి కొందరు.

"అయ్యో! నా దేవుడా!" రంగమ్మ కళ్లలో వరద గోదారి.

"నాన్నా! నాన్నా!" సుశీల కళ్లలో కృష్ణమ్మ వరద.

ఏడుపు, కన్నీరు.

ఏడుపూ, కన్నీరూ లేకుండా కోటిరెడ్డి శవం పక్క నిలబడివుంది ఒక్క లీల మాత్రమే.

"లీలా! నీ అయ్యగారు నీకులేరు!" లీల వీపు నిమురుతూ ఏడ్చింది రంగమ్మ.

లీల అట్లాగే చూస్తూవుంది కోటిరెడ్డి శవంవైపు.

"ఒరేయ్! ఆ కుక్క చూడరా! ఎట్లా మనిషిలా చూస్తూవుందో! దొర ఈ నెలరోజులూ మంచం మీదుంటే అయినా చూస్తూ, దొర ఎదుటే గదిలో కూకుండేదిరా! దొరకు అదంటె మాసెడ్డ ప్రాణం. పాపం! ఇప్పుడది ఎట్లావుందో చూడు!" కోటిరెడ్డి పాలేరు వెంకన్న తనపక్కనున్న వీరాయితో అన్నాడు.

ఏడుపులు! ఏడుపులు!

ఆఖరిసారి అరుపులు.

"వెళ్లిపోతున్నారా?" రంగమ్మ తలబాదుకుంటూ వుంది.

"నాన్నా!" సుశీల హృదయవిదారకంగా ఏడుస్తూవుంది.

ఏడుస్తున్నవారివైపు దీనంగా చూస్తూవుంది లీల.

"లీలా! నీ అయ్యగారు వెళ్లిపోతున్నారు!" రంగమ్మ గట్టిగా ఏడుపు.

నేను కూడా అంతదూరం వెళ్తొస్తానన్నట్లు రంగమ్మవైపు చూసి శ్మశానానికి తీసుకుపోతున్న కోటిరెడ్డి శవంవెంట నడుస్తున్న మనుష్యులను తప్పించుకుంటూ శవవాహకుల పక్కకు వచ్చి వారివెంట నడుస్తూవుంది లీల.

"ఒరేయ్! మీ బావ ఏదీ వెంటతీసుకు వెళ్లక పోయినా ఆ కుక్క విశ్వాసాన్నైనా వెంట తీసుకు వెళ్తున్నాడురా! చూడు దాన్ని! పాడెమీదున్న కోటిరెడ్డి శవం కనిపించటంలేదనేమో తలెత్తి చూస్తూ ఎట్లా నడుస్తూవుందో" శవంవెంట వెనక నడుస్తూవున్న పంచాయతీ మెంబరు రంగారెడ్డి తన పక్కనున్న పులిరెడ్డితో అన్నాడు.

"కుక్కంటే అదీ కుక్క! 'మాలీలముందు జాతికుక్కలు బలాదూర్!' అనేవాడు మా బావ. పంచాయతీ ఆఫీసుకెళ్లినా, పొలం చూడ్డానికి వెళ్లినా అది బావ వెంటే ఉండేది. నీకు తెలుసుగా,

ప్రాణం కన్న మిన్నగా ప్రేమించ గల శక్తి ఉంది. శక్తివంచన లేకుండా, సేవకు జీవితం అంకితం చేయగలదు. అవిధేయత ఎరగదు. విశ్వాసానికి మారు పేరు. ఇన్ని గుణాలు మూర్తీభవించినా నోరులేదు పాపం!

---

అది మా బావ ప్రాణాన్ని మంగిరెడ్డి పాలేరు చేతుల్లో.మరి ఎట్లా రక్షించిందో? అందుకే బావకు అదంటే ఎక్కడలేని ప్రేమగా ఉండేది. బావ దాన్ని పూజించేవాడనుకో! దానిమెడలో దండలు వేసేవాడు, కుంకంబొట్టు పెట్టేవాడు! నైవేద్యం పెడుతున్నట్లే మాంసం ముక్కలు తన చేతులతో తినిపించేవాడు! అబ్బో! ఇటు వంటివి చాలా చేసేవాడు!" కోటిరెడ్డి బావ మరది పులిరెడ్డి ఏదో బాధతో చెప్పాడు.

శ్మశానం.

మంటలు, మంటలు, మంటలు.

శవదహనం.

'నన్ను విడిచి వెళ్ళిపోతున్నారా!' అన్నట్లు దీనంగా మంటలవైపు చూస్తూవుంది లీల.

అంతా అయిపోయింది.

ఇళ్ళకు బయలుదేరారు అందరూ.

లీల కదలలేదు.

'ఇంతకాలం నన్ను సాకిన మనిషి శరీరం ఇప్పుడేమైపోయింది' అన్నట్లు చూస్తూవుంది అది కోటిరెడ్డి చితాభస్మాన్ని.

పాలేరు వెంకన్న శ్మశానంనుంచి బలవంతంగా ఇంటికి లాక్కువచ్చాడు లీలను.

"లీలా!" బావురుమంది రంగమ్మ మళ్ళీ.

'ఏడవకండి! నాకుమాత్రం బాధగాలేదూ! ఆమాటకొస్తే నాకే ఎక్కువ బాధగా ఉంది' అన్నట్లు రంగమ్మవైపు చూసి మెల్లగా ఇంట్లోకి నడిచింది లీల.

కోటిరెడ్డి చనిపోయిన గది దగ్గరకు వెళ్ళింది,

కోటిరెడ్డి చనిపోయిన గదిలోకి వెళ్ళింది.

కోటిరెడ్డి చనిపోయిన మంచం దగ్గరకు వెళ్ళింది.

ఆ మంచాన్ని కొంచెంసేపు తదేకంగా చూసి మంచానికి తలవైపు కూర్చుంది.

మళ్ళా అదేచూపు.

చూపులో ఏదో అన్వేషణ.

ఏదో ఆవేదన.

ఇంతవరకూ ఉండి ఇప్పుడు లేకుండాపోయిన మనిషికోసం అన్వేషణ.

ఇంతవరకూ ఉండి ఇప్పుడు జాడలేక అయి పోయిన మనిషికోసం ఆవేదన.

దాని విశ్వాసానికంతో దాన్ని గేదె [illegible]

---

## సైత్రల్

---

మీద తొక్కినప్పుడు తొడ విరిగిపోయినట్లున్న దాన్ని పశువుల డాక్టరుకు చూపించి, ఇంజక్షన్ చేయించి, కట్టుకట్టించి బాగుచేయించి, పెంచి పోషించి పెద్దచేసి, "లీలా!" అని పిలిచే మంచి మనిషికోసం అన్వేషణ, ఆవేదన.

మంచంమీదున్న లీల చూపు గది గుమ్మం మీద గోడకు వేలాడుతున్న పెద్దఫోటోమీదకు మరలింది. ఆ ఫోటోలో లీలను పక్కన కూర్చో బెట్టుకునివున్న కోటిరెడ్డి మందహాసం చేస్తున్నాడు.

మంచందగ్గరనుంచి లేచి కొంచెం ముందుకు వెళ్ళి ఫోటోవైపు తలెత్తి చూసింది లీల.

'నా కింక ఒళ్ళెవరు నిమురుతారు? స్నానం ఎవరు చేయిస్తారు?' అని ప్రశ్నిస్తున్నట్లు ఫోటోవైపు లీల చూపు.

'పక్కన కూర్చోబెట్టుకుని నాముందుకాళ్ళను భుజాంమీద వేసుకుని "లీలా!" అని ఎవరు ముద్దుపెట్టుకుంటారు?' అన్నట్లున్న చూపు, లీల చూపు.

మళ్ళీ మంచంవైపు తిరిగింది లీల.

మంచం దగ్గరకు వెళ్ళి మంచం కాళ్ళు నాకి గది బయటకు నడిచింది.

బయటకు వెళ్ళుతున్న లీలను చూసి సుశీల పిలిచింది. "లీలా! రా! అన్నం తిందుగాని."

లీల నిలబడలేదు.

"అమ్మా! పదిరోజులనుంచి లీల సరిగా అన్నం ముట్టటంలేదమ్మా!" అంది సుశీల రంగమ్మతో.

రంగమ్మ మాట్లాడలేదు. ఆయన పోయారని ఆ నోరులేని జంతువు ఎంత బాధపడిపోతూంది! అయ్యో, లీలా! ఆయ నారోజు పొలంనుంచి వస్తుంటే మంగిరెడ్డి పాలేరు డొంకలో కాపు కాసి ఆయనను చంపటానికి మీదపడినప్పుడు వాణ్ణి ఎట్లాపడితే అట్లా కాటేసి వాడి కాలికండ పీకి ఆయనను రక్షించావు. కాని మేము ఎన్ని మందులు వాడి కూడ ఆయన్ను రక్షించుకోలేక పోయాం—అనుకుంది రంగమ్మ మనసులో.

లీలను చూస్తే ఆయన రంగమ్మ కళ్ళముందు నిలిచేవాడు.

రంగమ్మను చూసి తలదించుకుని మెల్లగా తోటలకు వెళ్ళిపోయేది లీల.

కోటిరెడ్డి చనిపోయినప్పటినుంచి లీల ప్రతిరోజూ కోటిరెడ్డి చనిపోయిన గదిలోకి వెళ్ళి, అక్కడ కొంచెంసేపు కూర్చుని, గది నలుమూలలా పిచ్చిగా కలయజూసి, గది గుమ్మంమీద వేలాడే, తను, కోటిరెడ్డి ఉన్న ఫోటోమీద దృష్టి నిలిపి తర్వాతగది బయటకు నడిచేది.

శ్మశానం దగ్గరకు వెళ్ళి కోటిరెడ్డిని దహనం చేసినచోట కొంచెంసేపు కూర్చుని అటూ ఇటూ దిక్కులు చూసేది, తలెత్తి ఆకాశంవైపుచూసేది, తలదించి దూరంగా కనిపించే పొలాలవైపు చూసేది లీల.

ఆ చూపుల్లో అదే అన్వేషణ, తిరిగిరాని వారికోసం ఏదో అన్వేషణ.

# నిద్రా సుందరి

## పోచిరాజు శేషగిరిరావు

చందన చర్చా సురభిళ
సుందర మందార మాల
కందళించె గాలులతో
సందడిగా మందిరాన

నిదుర మంపులో ప్రేయసి
కుదురుకొనెను గాటముగా
వలపు తెరలు ముమ్మరమై
తొలకె మనో నిలయమందు

పై దరి కెం జెదవులపై
విదిరిచె సుస్నిగ్ధ కాంతి
ఇరులు చిమ్మ ముంగురు లవి
ఫురులు కొనెను ముఖసీమను

దరహాసము చిమ్మె పెదవి,
విరిబోణి విచిత్ర చిత్ర
వీధిని పరువిడిన వెన్నె
వల్గనగతి తురగ పంక్తి

వలపు వాకలోతులలో
మునిగినదో ఈ మిటారి!
రసిక పాళికిన్ విందులు
ముసి ముసి నవ్వుల చిందులు

మించు దీవవలె మెఱయును
తళుకుమంచు, లతా తన్వి
వెన్నెల పన్నీట స్నాన
మాడినదో ఈ లవంగి!

తరితీపులు తొంగలింప
విరుల వాసనలు కరగెను
ముకుళిత పద్మమ్ము వోలె
ముదిత నిదురలోన దోచు.

చూపులలో సోయగమ్ము
సుప్త నేత్రముల డాగగ
స్పృహణీయపు శోభతోన
సుదతీమణి సొబగు మీఱు.

ఒక ప్రక్కకు నొదిగె లేమ
వికసించిన మల్లెపూలు
జలజలమని రాలె సెజ్జ
తలపులలో తంత్రమేమొ!

మధుర మధుర స్వప్నమ్మున
కథలు కట్టుచున్న దొకో!
చిఱునవ్వులు వెలువ పెదవి
నాట్యమాడు—రసభరముగ

ఒక విలాస విచ్ఛిత్తిలో
*శకలమయ్యె నెలత నిదుర*
అలసాలస వీక్షణముల
వాలుగంటి చూచె ప్రియుని.

ఋతుక్రమం అలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి


పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రు॥
సగం కోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు
ప్రతి చోట దొరకును

దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టకు దేవి పిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

MFRS:- SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు: మెస్సర్సు. సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు
రాంగోపాల్ స్ట్రీట్, విజయవాడ—2.




• మీ అవసరాలకు తగినట్టుగా మలచబడినవి

మీకొరకు అత్యధునాతన యంత్రాలపై, చిరకాలానుభవంతో మేము మొదటిరకం ప్యాకింగ్ సామగ్రిని తయారు చేస్తాము.

మన్నికగల టీ చెస్ట్ బాటెన్ : ప్యాకింగ్ పెట్టెలకు చెక్కలు : పారిశ్రామిక కర్మాగారాలలో వాడకానికి చెక్కలు.

టీ చెస్ట్ బాటెన్‌లకు సరసమైన ధరలు:
కిల్న్ సీజనింగ్, ప్రెజర్ ట్రీట్‌మెంట్ కూడా చేయగలము.

SHRI SAMPURAN SAW MILLS

శ్రీ సంపూరన్ సా మిల్స్
8/9, బెన్‌టినిక్ స్ట్రీట్ కలకత్తా-1
ఫ్యాక్టరీ: యమునా నగర్ (అడవి మధ్యన కలదు)
రైల్వేస్టేషన్: జగధ్రీ, పంజాబ్.

Progressive/SSM-3 TL

గుంటూరుకు ఏజంట్లు: మెస్సర్స్. బి. ఆర్. ఎస్. ఏజన్సీస్.
కోబాల్డ్‌పేట, గుంటూరు—2.

## లీల

ఆ చూపుల్లో అదే ఆవేదన, కనిపించకుండా పోయినవారికోసం మూగ ఆవేదన.

"కోటిరెడ్డి కుక్క బక్కచిక్కిపోయింది, పాపం, విచారంతో." ఒక పుల్లారెడ్డి సానుభూతి.

"ఎంత హుషారుగా ఉండే కుక్క చావుకళ వచ్చినట్లే ఎంతగా మారిపోయింది"—మరొక వెంకటరెడ్డి అభిప్రాయం.

"చచ్చిన మనిషికోసం అది పడుతున్న బాధ ఎవరికీ ఉన్నట్లే లేదు!" ఒక సుబ్బారెడ్డి అభిప్రాయం.

"పాపం! మొన్న అది పంచాయతీ ఆఫీసుకు వెళ్ళి గదులన్నీ తిరిగిందట. కోటిరెడ్డి అక్కడున్నాడనుకుని వెదికిందేమో! కోటిరెడ్డి కూర్చునే కుర్చీదగ్గరకు వెళ్ళి దాన్ని నాకి బయటకు వచ్చేసిందట. పంచాయతీ బవాను చెప్పాడు. చచ్చిన కోటిరెడ్డి దయ్యంగానైనా ఆ కుక్కకు కనిపిస్తే అది కాస్త బాగుపడేదేమో!" ఒక శివారెడ్డి సానుభూతి.

"అయ్యో! లీల నెలనుంచి సరిగా అన్నం తినటమే మానేసింది. ఎట్లా?" ఇది సుశీల సందేహం.

కోటిరెడ్డి చనిపోయి నెల కావస్తూ ఉంది.

లీల చిక్కిపోయి ఎముకల గూడుగా మారి కూడ నెలకావస్తూంది.

లీల కళ్ళలో కాంతి తగ్గిపోయింది.

లీల కాళ్ళలో శక్తి ఉడిగిపోయింది.

అయినా, ఇంకా అదే అన్వేషణ.

ఇంకా అదే ఆవేదన.

కోటిరెడ్డి గదిలో అన్వేషణ—అన్వేషణ! అన్వేషణ! ఆవేదన!

పంచాయతీ ఆఫీసులో ఆవేదన!—ఆవేదన! ఆవేదన! అన్వేషణ!

శ్మశానంలో అన్వేషణ—ఆవేదన — అన్వేషణ —ఆవేదన.

కోటిరెడ్డి అప్పటికే చాలామంది మనసుల్లోని మరపుల మారుమూలలకు జారిపోయాడు.

కాని లీల మెదడులో నిలిచే ఉన్నాడు కోటిరెడ్డి.

అందుకే అన్వేషణ, ఆవేదన, మనోవేదన.

"పెటపెటలాడే వయసులో ఉన్న ఆడపిల్లలాగ ఉన్న ఆ కుక్క, పాపం, ఇప్పుడు ముసలిదైపోయినట్లే ఉందిరా! మొన్న పంచాయతీ ఆఫీసుకు అది వెళ్తే, దాన్ని 'ఛేయ్! ఛేయ్!' అని తోలేశారట, పాపం!" పుల్లారెడ్డి సానుభూతి.

"అందుకేనోరా! అదీమధ్య శ్మశానంలోనే కూర్చుని వుంటూవుంది. నేను పొలంనుంచి వస్తూ చూస్తూన్నాగా?" వెంకటరెడ్డి.

"అమ్మా! నిన్నటినుంచి మన లీల అసలు ఇంటికే రాలేదే! ఏమైందో?" సుశీల రంగమ్మను అడిగింది.

# ప్రాణప్రదమైన ధమని మరమ్మత్తు

**రానున్న పక్షవాతాన్ని రానివ్వక, పోనున్న ప్రాణాలను పోనివ్వక ధమనుల మీది శస్త్రచికిత్స మూలంగా సంపూర్ణమైన ఆయురారోగ్యాలను ప్రసాదిస్తున్నారు శస్త్రవైద్యులు. గత దశాబ్దంలో జరిగిన శస్త్రశాస్త్రాభ్యుదయాలలో ఇది అద్వితీయమైనది అనటం నిర్వివాదాంశం.**

ఏభై ఏళ్ళ చిత్రకారుడి కుడిచెయ్యి పడిపోయింది. అతని తెలివితేటలు కూడా మందగించాయి. కొన్ని మాసాలు ఇలా అవస్థపడి తరువాత వైద్యుల సలహా పొందాడు. అతని కుడిచేతికి ఇలా పక్షవాతం రావటానికి కారణం మెదడుకు వెంబడి రక్తాన్ని తీసుకుపోయే ఒక ధమని (ఆర్టరీ) లోపల రక్తం గడ్డకట్టుకు పోవటమే అని వైద్యులు కనుక్కున్నారు. వెంటనే ఒక గంట ఆపరేషను చేసి మెడలోని అడ్డుపడిన ధమని భాగాన్ని తీసేసి, కృత్రిమ ధమనిభాగాన్ని ఆ స్థానంలో అమర్చి కుట్టివేశారు. మెదడుకు మామూలు రక్తప్రసరణ జరగటం మూలాన మార్పు వెంటనే తెలుస్తుంది. పడిపోయిన చేతిలో సంచలనం కలిగింది. నెలరోజులు కాక ముందే అతను మళ్ళీ చిత్రలేఖనం చెయ్యగలిగాడు!

ఇలాగే ఒక అరవైఏళ్ళ గృహలక్ష్మికి మెడ లోని ధమనులలో రక్తం గడ్డకట్టుకుపోయి రక్తప్రవాహానికి ఆటంకం కలిగినందువల్ల మాట పడిపోయింది. కుడిచెయ్యీ కుడి కాలూ బలహీనమైనాయి. మొదటిసారి ఇలా జరిగినప్పుడు కొన్ని నిమిషాలు మాత్రమే ఈ లక్షణాలు కనిపించాయి. ఆమె ఆ సమయంలో అశ్రద్ధ చేసేసరికి రెండవసారి ఇవి మరింత తీవ్రంగా వచ్చాయి. ఆమెకు కుడిపార్శ్వంలో పక్షవాతం వచ్చింది. మాట మొదట పడిపోయింది. తరువాత సరిగా పొందిక లేకుండా మాటలు వచ్చేవి. పక్షవాతం ఆరంభదశలో ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. వెంటనే మహత్తరమైన ఆపరేషను జరిగింది. మెడలో మత్తుమందు ఇంజక్షన్ చేసి, ఆపరేషను చేస్తున్నందువల్ల ఆమె మనస్పృహలోనే ఉంది. ఆపరేషను ఆపుతూండగానే, "నాకు మాట వచ్చేసింది" అని ఆమె చెప్పగా వినేసరికి శస్త్రవైద్యుడి ఆనందానికి మేరలేదు. ఆపరేషను విజయం వెంటనే ద్యోతకమైంది. ఆ మరునాటికి మర్నాడు ఉదయం మంచంమీద కాళ్ళు కదిలిస్తూ, మాట్లాడుతూ, కుడి చేతితో పేజీలు తిప్పుతూ, ఆ వెనువెంటనే వార్తాపత్రిక చదివి వినిపిస్తున్నదంటే ఎంత వింత విషయమో చూడండి.

రక్తనాళాలలో సంభవించే ఉపద్రవాలు ఒక్కొక్కప్పుడు ప్రాణాన్నే బలితీసుకుంటాయి. లేదా మనిషిని శక్తిహీనుడుగా పక్షవాతంతో సంఘంలో అప్రయోజకుడుగానైనా చేస్తాయి. ఇలాంటివారికి ప్రారంభదశలో చికిత్స జరిగితే సంపూర్ణమైన ఆయురారోగ్యాలను ప్రసాదించే అవకాశం ఉన్నది. ధమని వ్యాధి అనేకరకాలుగా, అనేక అవయవాలలో సంభవించవచ్చు. రక్తనాళాలలో రక్తం గడ్డకట్టుకుపోయి, రక్తసంచారక్రియకు ఆటంకం కలిగించి పక్షవాతానికి దారితీయవచ్చు. లేదా, మూత్రపిండాల రక్తనాళాలు సంకుచితమై రక్తపు పోటుకు కారణభూతం కావచ్చు. లేకపోతే కాళ్ళకు రక్తాన్ని మోసుకుపోయే 'ఫెమొరల్ ఆర్టరీ' మూసుకుపోయినట్లయితే కాళ్ళకు చాలినంత రక్తం ప్రవహించక, పాదాలు బలహీనత, రంగు మార్పులు, చివరికి వేళ్ళలోనూ పాదాలలోనూ ఉండే జీవకణాలు నిర్జీవమైపోయి తమ ధర్మాన్ని కోల్పోవటమూ సంభవిస్తాయి. ఇలాంటి ఉపద్రవాలలో ఆయుకో

## వైద్యాలలో చోద్యం

సల శక్తిని అన్ని సామాన్యమైన ధమని శస్త్రచికిత్స (ఆర్టీరియల్ సర్జరీ) వైద్యులకు ప్రసాదించింది.

ఈ అపూర్వమైన ఆపరేషను సూత్రాన్ని ఆవిష్కరించి, ప్రత్యక్షంగా మనిషిమీద చేసి చూపి, విజయశంఖారావం పూరించిన ఘనుడు డాక్టర్ మైకేల్ డిబేకీ. టెక్సస్ రాష్ట్రంలోని హ్యూస్టన్ నగరంలో శస్త్రవైద్యుడు ఆయన. ధమనిలో వ్యాధిగ్రస్తమైన భాగాన్ని తీసేసి, కృత్రిమంగా తయారు చేయబడిన కృత్రిమ నాళాన్ని ఉంచి, కుట్టివేసి ఆశలేని ఆయురారోగ్యాలను మళ్ళీ ప్రసాదించాడు. ప్రస్తుతం ఆయన ఏటేటా ఇలాంటివి 700 ఆపరేషన్లు స్వయంగా చేస్తున్నాడు. అంతేకాకుండా వివిధ దేశాలనుంచి వచ్చిన శస్త్రవైద్యులకు ఈ ఆపరేషను వివరాలలో శిక్షణ నిచ్చి, మానవాభ్యున్నతికీ, శాస్త్రాభ్యుదయానికీ తోడ్పడుతున్నాడు.

మరణాల కారణాలను తరిచి చూసినట్లయితే సగానికిపైగా ధమనుల వ్యాధులవల్ల సంభవిస్తున్నవే అనే విషయం తేటతెల్లమవుతుంది. శరీరంలో అలుముకున్న వ్యాధివల్లే ధమని వ్యాధి వస్తున్నదనీ, శిథిలమైన శరీరంలోని రక్తనాళాలు శిథిలమై ఉంటాయనీ పూర్వం అనుకునేవారు. ఇవి కేవలం అపోహాలే అనీ, నిజానికి అన్ని ధమనులలోగానీ, ఒకే ధమనిలో అన్ని భాగాలలోగానీ వ్యాధి ఉండి తీరాలనుకోటం పొరబాటే అనీ తేటతెల్లమయింది. ధమని వ్యాధి స్థానికంగా, ఖండితం (సెగ్మెంటల్) గా ఏర్పడుతుందనీ, వ్యాధిగ్రస్తమైన ధమనిభాగానికి అటూ ఇటూ ఉండే ధమని ఖండాలు ఆరోగ్యవంతంగానే ఉంటాయనీ శస్త్రవైద్యులు స్వానుభవంలో తెలుసుకున్నారు. అయితే, మరి ఆ వ్యాధిగ్రస్తమైన ధమని ఖండాన్ని తీసేసి, మరొక కృత్రిమనాళాన్ని ఉంచి మరమ్మత్తు చేస్తే అనారోగ్యాన్ని అల్పాయుర్దాయాన్ని జయించవచ్చునుగదా అంటారుకదూ? ఇదుగో, ఈ సూత్రాన్నే డిబేకీ మహాశయుడు ఘన ఆమోఘమైన ఆపరేషన్లో ఉపయోగించాడు.

ఆర్టీరియల్ ఆపరేషను అంటే సామాన్యమైనదికాదు. అవి సుతిమెత్తని నాళాలు. గట్టిగా పట్టుకుంటే చిరిగిపోయేలా ఉంటాయి అవి. సెన్నలు మురికిలా సన్నగా ఉండే ధమనులను లతక ానికి పందకుట్టుకునైనా వెయ్యాలంటే ఎంత కష్టసాధ్యమో ఊహించుకోవచ్చు. ఎంతో నైపుణ్యం ఉంటేనేగాని ఇది సాధ్యపడదు. ఆర్టరీల ఆపరేషన్లలో అనేక రకాలు ఉన్నాయి. ఒక ధమనిలో ఒక ఖండంలో రక్తం గడ్డకట్టుకుపోయి రక్తసంచారానికి అవరోధం ఏర్పడిందనుకోండి. అలాంటప్పుడు ఆ నాళాన్ని కోసి, లోపలి అవరోధాన్ని తీసేసి, రక్తనాళం గోడలను శుభ్రపరిచి, ఆపరేషను చోటును కుట్టివెయ్యటం ఒక పద్ధతి. అవరోధం ఉన్న ఖండానికి పైనా క్రిందా ఉండే భాగాలకు మధ్య ఒక కొత్త మార్గాన్ని కృత్రిమంగా ఏర్పాటు చేయటం రెండవ పద్ధతి. చెడిపోయిన భాగాన్ని పూర్తిగా తీసేసి, ఆ స్థానంలో అదేసైజు కృత్రిమనాళాన్ని ఉంచి కుట్టివెయ్యటం మూడవ పద్ధతి. ఏ పద్ధతిని అవలంబించినా రక్తప్రసరణ నిరాటంకంగా జరిగి కోరిన ఫలితాలను ఇస్తుంది.

దీనిని శస్త్రవైద్యులు గత దశాబ్దంలో జరిగిన అద్వితీయమైన శస్త్ర శాస్త్రాభ్యుదయంగా పరిగణించటానికి కారణం ఏమిటి అంటారేమో?

---

"అయ్యో, రామచంద్రా! ఆయన్ని తీసుకుపోతూ లిలను కూడా తీసుకుపోయినా పోయేది. దాని బాధ మేం చూడలేకపోతున్నాం, దేవుడా!" రంగమ్మ కంటనీరు.

"అమ్మా! పాశానంలో అయ్యగార్ని దహనం చేసినచోట మన కుక్క పడివుంటదమ్మా! ఎప్పుడు వచ్చిపోయిందో ఏటో రాంబండులు పీక్కు తింటుండాయి—పొలంనుంచి వస్తూనే చూశానమ్మా!" అప్పుడే అక్కడకు వచ్చిన పాలేరు వెంకన్న చెప్పాడు.

"లిలా!" ఏడుస్తూ కోటలెడ్డి గదిలోకి పరుగెత్తింది సుశీల.

రంగమ్మ రాతిబొమ్మలాగ అలాగే నిలబడి ఉంది. ★